
80 వేలతో ఉచిత చేతి పంపు ఏర్పాటు



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ప్రభుత్వ బడే బంగారు భవిష్యత్‌కు బాట



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 168 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 14 జూన్ 2026

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

**గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం**

**మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి**



**మంచిర్యాల,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
కేవలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా **మిగతాది 2లో...**

# రెయిన్ అలర్ట్

**హైదరాబాద్‌లో భారీ వర్షం -పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం**

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం రేవంత్**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం**

**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **మిగతాది 2లో...**





# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం**

**సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం**

**తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి**

**ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా **మిగతాది 2లో...**

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

**విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో **మిగతాది 2లో...**

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**

**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**



2లో.

# అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

**ఐదురుగు వైమానికి సిబ్బంది మృతి?**

**గౌహతి,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో **మిగతాది 2లో...**



# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్



**జూన్ 30న బాధ్యతల స్వీకరణ**

**ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్**

**సైన్యం ఆధునికీకరణలో కీలక పాత్ర**

**న్యూఢిల్లీ,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్)**
భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. **మిగతాది 2లో...**

# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

**కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క**

**పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి**



**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో **మిగతాది 2లో...**



# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

**ఎలాంటి కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణ**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శ**

**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో **మిగతాది 2లో...**

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

**పేదల చెంతకు వైద్యారోగ్య సేవలు**

**ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**

**విజయవాడ,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. శనివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని **మిగతాది 2లో...**



# వీబీజీ రాంజీ స్కీం పట్ల ప్రభుత్వ నిరసన

(మొదటి పేజి తరువాయి)

ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేందప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రెండేళ్లలో ఆరోగ్యశాఖలో గణనీయమైన ప్రగతి

(మొదటి పేజి తరువాయి)

మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు. రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందిరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సమర్ధనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.్గ ÷ళిడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్, క్యూరేటివ్ స్థాయి నుంచి ప్రిడెక్టీవ్ విధానాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు.

----------------

# స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన

**15న తెరుచుకోనున్న పాఠశాలలు**

**వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ**

**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేరొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# రెయిన్ అలర్ట్



(మొదటి పేజి తరువాయి)

ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు ఎంపి హాజరు

**బిఆర్ఎస్ నీచంగా వ్యవహరించిందన్న అనిల్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. ఇందులో భాగంగా శనివారం కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రత్యేక విచారణ బృందం సిట్ సుదీర్ఘంగా విచారించింది. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో దాదాపు అరగంట పాటు ఈ విచారణ కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన పోలీసులు, ఇందుకు సంబంధించిన కొన్ని సాంకేతిక ఆధారాలను ఆయన ముందు ఉంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఏ ఏ రోజుల్లో, ఏ సమయాల్లో ఫోన్ కాల్స్ ట్యాప్ చేశారనే వివరాలను అధికారులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఇదే కేసులో అనిల్ కుమార్ యాదవ్ తండ్రి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ నిర్ధారించింది. అయితే, ఆయన వయోభారం, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేరుగా వారి ఇంటికే వెళ్లి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. సిట్ విచారణ అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడింది. నా ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు గుర్తించి నన్ను విచారణకు పిలిచారు. ఏ రోజు, ఏ టైమ్‌కు ట్యాపింగ్ జరిగిందో కొన్ని కీలక ఆధారాలను నా ముందు ఉంచి వివరాలు అడిగారు. అప్పట్లో మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము పార్టీ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసేవాళ్లం. అయితే, మేము ఏదైనా కార్యక్రమం తలపెట్టి ఇంటోంచి గడప దాటకముందే మా ఇంటి ముందు పోలీసులు వాలిపోయేవారు. మాకు అప్పట్లో అస్సలు అర్థం కాలేదు.. మేము ఎ÷-లాన్ చేసుకున్న విషయాలు పోలీసులకు ఎలా తెలుస్తున్నాయా అని ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పుడు సిట్ ఆధారాలు చూపిస్తుంటే అసలు విషయం అర్థమైంది'. అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. తనతో పాటు తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అనిల్ కుమార్ మండిపడ్డారు. ఆయన స్టేట్‌మెంట్ తీసుకోవడానికి అధికారులు ఇంటికి వస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎంతటివారైనా సరే చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

# కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు.సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

(మొదటి పేజి తరువాయి)

బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# బిజెపి కుట్రలకు మీనాక్షి బలి

(మొదటి పేజి తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని బిజెపి కుట్రకు పూనుకున్నదని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు.మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# అసోంలో కుప్పకూలిన వైమానికదళ విమానం

(మొదటి పేజి తరువాయి)

చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఏఎన్-32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్ సైనిక రవాణా విమానం. తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా దీనిని రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్‌లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి)

భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నతమైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట ఇచ్చిన కేవలం 37 రోజుల్లోనే నిధులు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం కూడా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేందుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను కూడా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా మీద కోపం నేతన్నల మీద చూపొద్దు

(మొదటి పేజి తరువాయి)

పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణిలో బొగ్గు మాయంపై విచారణ

**- సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ**

**హైదరాబాద్,జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సింగరేణిలో అవకతవకలు జరిగాయంటూ వచ్చిన వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి నుంచి దాదాపు రూ.1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. భద్రతను కఠినతరం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయి పడి ఉంది. దీంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి నెలకొంది. సంస్థలో సేఫ్‌గార్డ్స్, ఇంటర్నల్ కంట్రోల్ సిస్టమ్ పనితీరును సమీక్షించాలి. సింగరేణి సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని లేఖలో పేర్కొన్నారు. 40 వేల మందికి పైగా ఉన్న సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతోపాటు సంస్థ భవిష్యత్తును కాపాడటం మన అందరి బాధ్యత అని చెప్పారు.

# 80 వేలతో ఉచిత చేతి పంపు ఏర్పాటు

### సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్

**ఏన్కూర్, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల పరిధిలో పైనంపల్లి గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతి పంపును శనివారం సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని





అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత మంచినీటి పంపును ఏర్పాటు చేయటం ద్వారా గ్రామస్తులు సిడిఏ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, దైవ సేవకులు ఎఐసిసి మండల అధ్యక్షులు బి పౌలు,



ఆంద్రేయ, యోహాను , ప్రకాష్ , భాష, మహిళలు పాల్గొన్నారు.

# ఎల్.ఎమ్.డి జడ్పీ హైస్కూల్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల...




**తిమ్మాపూర్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశాభివృద్ధి, సేవా స్వచ్ఛత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్.ఎమ్.డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు. కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయనీ, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంట మల్ల ప్రేమ్ చంద్, చిందం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పాఠశాలలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది

### "మన బడి - మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

**కరీంనగర్ జిల్లా జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మన బడి – మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 2వ డివిజన్ తీగలగుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశుభ్రం చేశారు. తరగతి గదులను నీటితో కడిగి శుభ్రపరిచారు. విద్యార్థులు ఉపయోగించే బెంచీలు, కిటికీలు, తలుపులు, ప్రాంగణంలోని మొక్కల పరిసరాలను సైతం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ "మన బడి – మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు




కోరారు."పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు సమాజానికి ఆస్తులని, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకుంటే వారి ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలోచనలకు అనుగుణంగా పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా





ప్రతినిధులు, యువత, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే భవిష్యత్తులో కూడా పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# రాజన్న సిరిసిల్లలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై శిక్షణ శిబిరం..



**రాజన్న సిరిసిల్ల జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్‌లో రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ స్థాయిలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన, శిక్షణ శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ ఇన్‌చార్జ్ సెక్రటరీ సచిన్ సావంత్ తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. శిక్షణ శిబిరంలో ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా మార్పులు తదితర అంశాలపై బీఎల్‌ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌ఏలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడే బంగారు భవిష్యత్‌కు బాట

### ప్రభుత్వ పాఠశాలలో చేరండి

### బడిబాటతో తల్లిదండ్రుల్లో చైతన్యం

### ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులు, కౌన్సిలర్

**కల్లూరు, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమానికి కల్లూరు మున్సిపాలిటీ 15వ వార్డులో శుక్రవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. స్థానిక కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, పౌష్టికాహారం, ఉదయం రాగి జావా, మధ్యాహ్న భోజనం, క్రీడా



సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న ఉదాహరణలను తల్లిదండ్రులకు వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయుల అంకితభావం, మెరుగైన విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆసక్తి వ్యక్తం చేస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు






ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరకా రామారావు, ఉపాధ్యాయులు మామిడాల వెంకటేశ్వరరావు, కె. రమాదేవి, సి.హెచ్. అనితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా ఎస్.ఐ.ఆర్ పై బి.ఎల్.ఎలకు శిక్షణ..





**మానకొండూర్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్)పై మానకొండూర్ నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లకు (బి.ఎల్.ఎ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లిలోని సాయిరామ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్.ఐ.ఆర్ మానకొండూర్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ఎస్.ఐ.ఆర్ ద్వారా జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో కొత్త ఓట్ల నమోదు, మార్పులు, తొలగింపుల ప్రక్రియలో అప్రమత్తంగా ఉండి, అర్హులైన ప్రతి ఓటరు పేరును జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బి.ఎల్.ఎల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు నమోదుకు అత్యంత ప్రాధాన్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటరీ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా లోపాలు లేకుండా చర్యలు తీసుకోండి

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశం

### కప్పలబంధంలో అనామలీస్, అన్‌మ్యాప్డ్ ఎలెక్టర్ల ధృవీకరణ ప్రక్రియ పరిశీలన

**కల్లూరు, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఓటరు జాబితాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ బూత్ లెవల్ అధికారులకు సూచించారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధం గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న అనామలీస్, అన్‌మ్యాప్డ్ ఎలెక్టర్ల క్షేత్రస్థాయి ధృవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న బీఎల్‌ఓల పనితీరును సమీక్షించారు. గృహ



సందర్శనల ద్వారా ఓటర్ల వివరాల ధృవీకరణ, పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఉన్న లోపాల గుర్తింపు, సవరణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతం కావాలంటే క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అనామలీస్, అన్‌మ్యాప్డ్ ఎలెక్టర్ల ధృవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. ఓటరు జాబితా నాణ్యత మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# మోదీ 12 ఏళ్ల పాలనా స్పూర్తితో...





**● చీపురు పట్టి ఊడ్చి....పైపుతో నీళ్లు చల్లి...**

**● క్లాస్ రూంను అద్దంలా మార్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ● సిరిసిల్ల కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్‌లో "స్వచ్ఛ పాఠశాల" నిర్వహించిన కేంద్ర మంత్రి ● బండి సంజయ్ పిలుపుతో కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ పరిధిలో స్కూళ్లను శుభ్రం చేస్తున్న కార్యకర్తలు, టీచర్లు, విద్యార్థులు ● ఈసారి టెన్త్ విద్యార్థులకు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి ● టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటన**

**సిరిసిల్ల జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "స్వచ్ఛ పాఠశాల" కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను "స్వచ్ఛ పాఠశాల" పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం ఈరోజు ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "స్వచ్ఛ పాఠశాల" పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేశారు. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నాం. అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా "స్వచ్ఛ పాఠశాల" పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరాం. స్పూర్తిదాయకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు. నిన్ననే ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై నిన్ననే "టిఫిన్ బైఠక్" నిర్వహించాం. అందులో భాగంగా ఈరోజు పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఎల్లుండి గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా. పాఠశాల అభ్యున్నతి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతా. పాఠశాలలో నెలకొన్న సమస్యలపైనా త్వరలోనే సమీక్ష చేస్తా. పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

# ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ శక్తిగా ఎదుగుతోంది

**● వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అనుగుణంగా మోడీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన ● దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న ప్రధాని మోదీ ● మోది పాలనలో బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిన భారత్ .. ● జాతీయ భద్రత విషయంలో రాజీలేని వైఖరి అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వం... ● దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న చారిత్రకమైన, సాహసోపేతమైన బిల్లులను సాకారం చేసిన మోది సర్కార్ ● స్వచ్ఛ భారత్ నుంచి ఆర్టికల్ 370 రద్దు వరకు కీలక సంస్కరణలు ● మేకిన్ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ దిశలో ముందుకు... ● రైతు సంక్షేమానికి కేంద్రం భారీ ప్రాధాన్యం, పీఎం కిసాన్ , ఫసల్ బీమా యోజన, పంటలకు మద్దతు ధర, సబ్సిడీ ఎరువులతో రైతులకు అండగా నిలిచిన మోది ప్రభుత్వం ... ● మీడియా సమావేశంలో బిజెపి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి....**




**కరీంనగర్ జిల్లా జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ వేదికపై తన ప్రభావాన్ని మరింత పెంచుకుంటూ, గ్లోబల్ శక్తిగా ఎదుగుతుందని బిజెపి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి అన్నారు. శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా శాఖ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తోందని తెలిపారు. ఆ దిశలోనే మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన కొనసాగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్‌ను నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో ప్రధాని మోదీ నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రత వంటి అంశాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. గత పదేళ్లలో భారత్ సాధించిన ఆర్థిక పురోగతి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు, పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి ఫలితంగానే దేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని తెలిపారు. దేశ భద్రత విషయంలో కేంద్రం రాజీపడే ప్రసక్తే లేకుండా మోడీ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందన్నారు.సరిహద్దుల రక్షణ, ఉగ్రవాద నిర్మూలన, అంతర్గత భద్రత బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతోందని చెప్పారు. ప్రధానంగా దశాబ్ద దేశాన్ని పట్టిపీడించిన అనేక సమస్యలకు మోడీ సర్కార్ విముక్తి కల్పించిందన్నారు. కీలకమైన సాహసోపేతమైన చారిత్రక బిల్లులను సాకారం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు., స్వచ్ఛ భారత్ అభియాన్, జన్‌ధన్ యోజన, జీఎస్టీ, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య నిర్మాణం, మెకిన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, వందే భారత్ రైళ్లు, నేషనల్ హైవేల నిర్మాణం లాంటి నిర్ణయాలు దేశ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయన్నారు. ఈ నిర్ణయాలు దేశ పరిపాలనా వ్యవస్థలో, సామాజిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాల కల్పన ద్వారా మహిళలను స్వయం సమృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అదే దిశలో చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ముందు కొనసాగితే అడ్డుపడ్డాయన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి పట్ల, మహిళా బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని మహిళలంతా గ్రహించాలని కోరారు. మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా, ఎరువుల సబ్సిడీ వంటి పథకాల ద్వారా రైతులకు మోడీ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు ఎరువుల సబ్సిడీ రూపంలో ప్రయోజనం అందుతోందని వివరించారు.దేశాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే క్రమంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో భారత్ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలిచిందని, త్వరలోనే విశ్వ గురువు స్థాయికి భారత్ చేరుకుంటుందని ఆయన ఈ సందర్భంగా విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రోగ్రాం మీడియా ఇన్చార్జి వికాస్ రావు. మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా... వొడితల ప్రణవ్..

**● హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన ప్రణవ్.. ● ప్రభుత్వం అధికారంలో ఉండి ఎమ్మెల్సీ,విప్‌గా ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డి ఏం చేయలే. ● కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి రా అప్పుడు తెలుస్తుంది నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో... ● ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదు. ● అభివృద్ధి ఓర్వలేక కాంగ్రెస్ పై నిందలు. ● సర్ పై హుజూరాబాద్ లో బీఎల్ఏ లకు ప్రత్యేక అవగాహన సదస్సు**







**హుజురాబాద్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని, ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని, ఓటరు నమోదు జాబితా తొలగించే, జతచేర్చే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని దానికి ఉదాహరణ హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని, సర్పంచుల స్థానంలో మొదటి స్థానం, ఎంపీటీసీ, ఎమ్మెల్సీ లో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని, వడ్ల, మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని, చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు.కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో, ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు, ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలేదని, ఎమ్మెల్సీగా, విప్ గా, ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి కౌశిక్ రెడ్డి తీయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులను ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం, నిధులు మాయం, అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం, అభివృద్ధి కాంక్షించినదని అన్నారు. ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డినీ ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, దేవాలయ చైర్మెన్ లు, అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా అధ్యకురాల్లు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మైనారిటీ నాయకులు, సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్, అనుబంధ సంఘాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు?బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజూరాబాద్ కు ఎందుకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదని ప్రశ్నించారు ప్రణవ్. కనీసం ఉప ఎన్నికల సమయంలో స్వయంగా హరీష్ రావు ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి మళ్ళాయనీ, ఆనాడు పదేళ్లు ఉండి చేయలేదు ఇప్పుడు గెలిపిస్తే చేస్తామని ప్రజలను మభ్యపెట్టే మాటలు మానుకోవాలని హరీష్ రావుకు సూచించారు. కౌశిక్ రెడ్డి మాయలో పడి హరీష్ రావు కూడా అబద్ధాలు మాట్లాడారని, హుజురాబాద్ ప్రజలు చైతన్యవంతులనీ అన్ని గమనిస్తున్నారని అన్నారు.

# ఉప్పల్ అసెంబ్లీ బీఎస్పీ ఉపాధ్యక్షుడిగా వంపు వెంకటేష్ నియామకం

- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు మల్లెపోగు విజయ రాజు
- పార్టీ కండువా కప్పి స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పార్టీ నేతలు



**ఉప్పల్, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బృందం ఆధ్వర్యంలో ఉప్పల్ అసెంబ్లీ నూతన ఉపాధ్యక్షుడిగా రామంతపుర్ రాజేంద్రనగర్ కాలనీకి చెందిన వంపు వెంకటేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపోగు విజయ రాజు నియామక పత్రాన్ని అందజేసి, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్, ఉపాధ్యక్షులు కొండ అప్పారావు, కార్యదర్శి గ్యార గోవర్ధన్, ఈసీ సభ్యులు సుక్క దయానంద్, బోడుప్పల్ ఇన్‌చార్జి బొట్ల విజయ్, అసెంబ్లీ అధ్యక్షులు మీంద్రాల నర్సింగ్ రావు, నూతన బీఎస్పీ నాయకులు ఎండి జాఫర్‌తో పాటు బామ్‌సెఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ముకర్రంపురాలో మ్యాపింగ్ పనులు జూన్ 15 వరకు కొనసాగింపు టీమ్ అఖీల్ ఫిరోజ్

**కరీంనగర్ టౌన్ జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** 59వ డివిజన్ ముకర్రంపురా ప్రజలకు ముఖ్యమైన సమాచారం అందిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ జూన్ 15, 2026 (సోమవారం) వరకు కొనసాగుతుందని టీమ్ అఖీల్ ఫిరోజ్ వెల్లడించింది. అనంతరం దీూాలు శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతారని, శిక్షణ అనంతరం అవసరమైతే మ్యాపింగ్ పనులపై ప్రత్యేకంగా సమాచారం అందిస్తామని తెలిపారు. అల్హమ్దులిల్లాహ్, దీ=ూ మాజీ కార్పొరేటర్ శ్రీ అఖీల్ ఫిరోజ్ మరియు ఆయన బృందం అక్టోబర్ 2025 చివరి వారం నుండి నిరంతరంగా ఆరు నెలల పాటు ముకర్రంపురాలోని 59వ, 64వ డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మ్యాపింగ్ శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ముకర్రంపురాలోని అఖీల్ ఫిరోజ్ కార్యాలయంలో మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఇంకా మ్యాపింగ్ పూర్తి చేయించుకోని వారు కార్యాలయాన్ని సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే జూన్ 25, 2026 నుంచి దీూాలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఫారమ్‌లను స్వీకరించి, సరైన వివరాలతో నింపి తిరిగి సమర్పించాలని కోరారు. దీంతో ఓటరు జాబితాలో వారి పేర్లు సక్రమంగా నమోదు అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజల సహకారాన్ని కోరుతూ, ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ టీమ్ అఖీల్ ఫిరోజ్ కృతజ్ఞతలు తెలిపింది. బిఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఫారమ్‌లను స్వీకరించి, సరైన వివరాలతో నింపి తిరిగి సమర్పించాలని కోరారు. దీంతో ఓటరు జాబితాలో వారి పేర్లు సక్రమంగా నమోదు అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజల సహకారాన్ని కోరుతూ, ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ టీమ్ అఖీల్ ఫిరోజ్ కృతజ్ఞతలు తెలిపింది.




# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నర్సింగాపూర్, పోలంపల్లి సర్పంచులకు సన్మానం..




**కరీంనగర్ జిల్లా జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సింగాపూర్, పోలంపల్లి గ్రామాల సర్పంచులు లావణ్యమల్లేశం మరియు పెరిక రవిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని టఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు సర్పంచులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారులు గ్రామ సర్పంచులుగా ఎన్నిక కావడం శుభపరిణామమని పేర్కొంటూ, ప్రజా సేవలో వారు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న "విజయ సంకల్ప మహాయాత్ర" పోస్టర్‌ను సర్పంచుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ యాత్ర విజయవంతం కావాలనివారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు జరిగే కోటేశ్వర్, షబ్బీర్, నూనె రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ప్రయాణికుల ఆరోగ్య భద్రతలో సత్తుపల్లి ఆర్టీసీ ముందుంటుంది

**డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ**

**ఐదేళ్లుగా దాతల సహకారంతో కల్లూరు బస్టాండులో మజ్జిగ పంపిణీ**

**ఆర్టీసీ సేవలు అభినందనీయం**

**మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్**

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు**





**కల్లూరు, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రయాణికుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ సత్తుపల్లి ఆర్టీసీ వారు వేసవిలో దాతల సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ పంపిణీ, ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ అభినందనీయమని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు లు అన్నారు. శనివారం కల్లూరు బస్టాండ్లో 65 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండులో ప్రయాణికుల సౌకర్యార్థం వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తూ ఉండడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. ఈ వేసవిలో ఏప్రిల్ 10వ తేదీ నుండి జూన్ 13వ తేదీ వరకు దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేసి అందరి మనసులను గెలుచుకున్న సత్తుపల్లి డిపో అధికారులను వారు అభినందించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇదే వరవడిని ప్రతి సంవత్సరం కొనసాగించే విధంగా ప్రయత్నం చేస్తామని ప్రయాణికుల ఆరోగ్య భద్రత ముఖ్యమని అన్నారు. ఎక్కడా లేనివిధంగా కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకిట్ల పంపిణీ , మజ్జిగ పంపిణీ, మినరల్ వాటర్ ఏర్పాట్లు దాతలు సహకారంతో జరగడం సంతోషకరమని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, వార్డు కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు, నాయకులు ఖమ్మంపాటి వీరాస్వామి, యాసా శ్రీకాంత్, ఆళ్లకుంట నరసింహారావు, యనుముల రాము, ధరావత్ రవి లతోపాటు విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ యంగల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బావూపేట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోకపోతే ఎలా?

- శాశ్వత పరిష్కారం చూపండి
- జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కలెక్టర్ ఆదేశాలకు బావూపేట చేరుకున్న అధికారులు
- రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లించే పనులు ప్రారంభం




**భావుపేట జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మండలంలోని బావుపేట వద్ద రోడ్డుపై చిన్నపాటి వర్షం వస్తే నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళుతుండగా బావుపేట వద్ద రోడ్డుపై నీళ్లు నిలిచి సిరిసిల్ల నుండి కరీంనగర్ వరకు రాకపోకలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ గమనించారు. స్వయంగా వాహనం దిగి నీళ్లు నిలిచిన చోటకు వచ్చి ఆగారు. స్థానికులతో మాట్లాడారు. గతంలోనూ ఇలాంటి పరిస్థితిని చూశానని, ఆనాడు అధికారులకు చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోవడంపట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలు కావడంతో నిరంతరం ఈ సమస్య ఏర్పడుతుందని, స్కూళ్లు స్టార్ట్ అయితే ఆటోలు, బైక్ లకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు చెప్పడంతో .. వెంటనే బండి సంజయ్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు. తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలికంగా నీళ్లు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారులను పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద అధికారులు బావూపేట చేరుకుని రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లిస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు ప్రారంభించారు.

# బావుపేట వద్ద రోడ్డుపై బీజేపీ ధర్నా




- కరీంనగర్ - కామారెడ్డి రహదారిపై స్తంభించిన ట్రాఫిక్
- వారం రోజుల్లో రోడ్డును బాగు చేయకపోతే భారీ ఆందోళన చేపడతాం...
- బిజెపి మండల అధ్యక్షులు కుంట తిరుపతి హెచ్చరిక

**బావుపేట జూన్ 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారిపై బావుపేట స్టేజీ వద్ద రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై, నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్ .. కామరెడ్డి ప్రధాన రోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమైన కరీంనగర్ కామారెడ్డి ప్రధాన రహదారి మీదుగా సిరిసిల్ల, వేములవాడ తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు, వాహనదారులు బావుపేట రాగానే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇక్కడి ప్రాంతానికి వందలాది సంఖ్యలో తరలివచ్చే గ్రానైట్ వాహనాల రాకపోకలకు అనుగుణంగా రోడ్డు నిర్మించకపోవడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు. ప్రధాన రహదారి మీద ఏర్పడిన భారీ గుంతల కారణంగా, వర్షపునీరు ఆ గుంతలలో నిలిచి వాహన దారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందన్నారు. పూర్తిగా ఇక్కడి ప్రాంతం గుంతలమయమైన రహదారి కావడం వల్ల నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నా యన్నారు. గత కొంతకాలంగా ఈ ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా మారుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ముఖ్యంగా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ద్విచక్ర వాహనదారులు, కారు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడి తీవ్రంగా గాయపడ్డారని గుర్తు చేశారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకం కనిపిస్తోందన్నారు. బావుపేట వద్ద దెబ్బతిన్న రోడ్డుకు తక్షణమే శాశ్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలనీ, పనులు పూర్తయ్యే లోపు ప్రమాదకర గుంతల వద్ద వాహనదారుల రక్షణ కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ, కరీంనగర్ – కామారెడ్డి ప్రధాన రహదారి అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించాలనీ ఆయన డిమాండ్ చేశారు. "నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ ప్రధాన రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్లే ఎంతోమంది అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నందున, ప్రభుత్వం. అధికారులు స్పందించి వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల అనిల్ కుమార్, సోమినేని కర్ణాకర్, నేరెళ్ల గంగారం, సోమినేని అజయ్, సటు నవీన్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి: బుచ్చిరెడ్డి







## ప్రతిభకు ప్రోత్సాహం సాయిరాం కాన్వెంట్ హైస్కూల్‌లో విద్యార్థులకు నగదు బహుమతులు, ఘన సన్మానం

**ఉప్పల్ జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో సాయిరాం కాన్వెంట్ హై స్కూల్ లో విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ తో పాటు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎం.మనస్వి,585, ఎం. సాహితీ580, భావన 570, మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సాయిరాం కాన్వెంట్ హై స్కూల్ చైర్మన్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషి గుర్తించి వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో గత 35 సంవత్సరాల నుండి పాఠశాలను నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధిస్తున్నామని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతో విద్యార్థులను అన్నిరంగంలో తీర్చి దిద్దుతున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. నగదు బహుమతులు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమ విజయానికి సహకరించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానస, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులు



**వలిగొండ జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మార గోని శ్రీనివాస్ గౌడ్ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన వర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడుకళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, చిలుగూరిసత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం,బొడిగేసుదర్శన్, కదిరేని స్వామి,కొండూరు సత్తయ్య,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సన్మానించిన డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు




**రామన్నపేట జూన్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలానికి సంబంధించిన తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య మండల ఉపాధ్యక్షులు ఎండి ఇమామ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు గడ్డం యాదగిరి లను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు. అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

**తెలుగు సులభతరం "లిపి" సృష్టికర్త**

**చంద్రగిరి వెంకటేశ్వర్లు ఎంపిపిఎస్ బస్వాపురం**



**ఖమ్మం, ప్రతినిధి జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు "లిపి" ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు "లిపి" సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని "అనంతం" (1975 సంవలో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు. ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# గంగుల అమరేందర్ రెడ్డి మృతి చాలా బాధాకరం: సిపిఎం నాయకులు



**రామన్నపేట జూన్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామానికి చెందిన గంగుల అమరేందర్ రెడ్డి అకాల మరణం చెందడంతో వారి భౌతికకానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ పార్టీ సీనియర్ నాయకులు బండా జగన్మోహన్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని ఐలమ్మ మల్లేశం నాగటి ఉపేందర్ మాజీ వార్డు సభ్యులు నేమనంది లింగయ్య, నాగటి అంజయ్య,నాగటి మహేష్, నాయకులు నాగటి యాదయ్య ,దాసరి నర్సింహా, బోయిని రామచంద్రం,పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి,ఆవుల సత్తయ్య, ఏభూషి రవి,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భవిష్యత్తు భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఖమ్మం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎ సరి రామ్
- ఆర్టీసీ విలీనం దిశగా వేగవంతమైన అడుగులు
- పారదర్శకంగా యూనియన్ వెరిఫికేషన్ కార్మికుల సూచనలకు ప్రాధాన్యం



**ఖమ్మం, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీఎస్ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విలీన ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తోందని ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎ. సరి రామ్ తెలిపారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సానుకూల దృక్పథంతో ఉందని, ఈ చారిత్రాత్మక నిర్ణయం లక్షలాది ప్రయాణికులతో పాటు వేలాది మంది కార్మిక కుటుంబాల జీవితాల్లో భరోసా నింపే దిశగా సాగుతోందని ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ఆర్ఎం సరి రామ్ మాట్లాడుతూ...గత సమ్మె సమయంలో కార్మిక సంఘాలు ప్రస్తావించిన ప్రధాన అంశాలైన 2021 వేతన సవరణ, యూనియన్ల పునరుద్ధరణ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి కీలక అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుందని వివరించారు. అనంతరం విలీన ప్రక్రియను క్యాబినెట్ సబ్ కమిటీ పరిధిలోకి తీసుకువచ్చి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. **విలీన ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యానికే ప్రాధాన్యం** విలీనానికి సంబంధించిన సాంకేతిక, ఆర్థిక, పరిపాలనాపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కమిటీ ఇప్పటికే సమావేశమై అన్ని అంశాలపై లోతైన సమీక్ష నిర్వహించిందన్నారు. సమ్మె కాలంలో పెండింగ్‌లో ఉన్న డిమాండ్ల పరిష్కారానికి ఆర్టీసీ ఈడీల కమిటీ కార్మిక సంఘాలతో చర్చలు జరుపుతోందని వెల్లడించారు. ప్రతి కార్మికుడి అభిప్రాయానికి విలువనిస్తూ, వారి స్వరం విలీన ప్రక్రియలో ప్రతిధ్వనించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. త్వరలో కార్మిక శాఖ పర్యవేక్షణలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో పారదర్శక పద్ధతిలో యూనియన్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. **ఐకమత్యమే ఆర్టీసీ బలానికి మూలస్తంభం** ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సాధించిన కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో ప్రత్యక్ష భాగస్వాములుగా చేర్చి, వారి సూచనలు, సలహాలను క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలనకు పంపనున్నట్లు తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా, నూటికి నూరు శాతం పారదర్శకంగా తుది విలీన ప్రక్రియను పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాకుండా వేలాది కుటుంబాలకు జీవనాధారమని, దాని అభివృద్ధి కార్మికుల ఐకమత్యం, అంకితభావం, సేవా తత్వంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సంస్థ బలోపేతం, కార్మికుల సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్‌కు చెందిన కార్మికులు, ఉద్యోగులు అందరూ ఐక్యతను చాటుతూ విధులను మరింత బాధ్యతాయుతంగా నిర్వహించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జరిగిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ వి. మల్లయ్య పాల్గొన్నారు.

# పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పురస్కారం



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు, కవి రచయిత, సామాజిక సేవకులు పంజాల ఐలయ్యకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌరవ పురస్కారం లభించింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 2026 పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం వరంగల్ టీఎన్జీవో భవనములో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ముంగాల శాంతి కృష్ణ ఆచార్య, పోలోజు రాజకుమార్, పొడిసెట్టి విష్ణువర్ధన్, పద్మావతి, కిరణ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును మెడల్ జ్ఞాపిక శాలువతో సత్కరించి అందజేశారు.

# ఎల్‌నినో కార్యాచరణ ఏదీ..?

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకులు అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కావాల్సి ఉండగా అంలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాలు పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్ నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలుగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్ లో చల్లటి వాతావరణంతోపాటు నికరంగా వర్షాలు పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలులు వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాలు ఉంటాయి. క్లౌడ్ బరస్టులు ఉంటాయి. దీని వల్ల విపత్తులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షాలు తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందులు తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటలు పండవు. ఆదాయం లేక రైతులు, రైతు కూలీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతులు పంటలు సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతులు దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితులు ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న ప్రపంచ పర్యావరణ



దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం.

ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాలు వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, సైన్సు సంస్థలు ఎల్‌నినో దుష్పలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామయ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థలు, వ్యక్తులు ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడు కోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. కేంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపులు జరిపి వ్యయసాయ స ంక్షోభ నివారణకు చర్యలు తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

---

## కొండవీటి వాగు.. పాల వాగులపై
# 69 వంతెనల నిర్మాణం

- వర్షాకాలం దృష్ట్యా శరవేగంగా పనుల నిర్మాణం పూర్తికి చర్యలు
- నిర్మాణాలను పూరిశీలించిన మంత్రి నారాయణ
- జగన్ విమర్శలను మరోమారు తిప్పికొట్టిన మంత్రి



**అమరావతి,జూన్13:** అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. అమరావతిలో మంత్రి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,393 మాత్రమే ఖర్చు అవుతోందని వివరించారు. కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3,945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాజధాని అమరావతి పరిధిలోని కొండవీటి వాగు, పాలవాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ రెండు వాగులపై జరుగుతున్న వంతెనల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అమరావతిలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ రెండు వాగులపై మొత్తం 69 బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందని, వర్షపు నీరు సాఫీగా సాగిపోయేలా ఇంజనీరింగ్ ప్రణాళికలతో పనులు వేగవంతం చేశామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి భవనాల నిర్మాణ వ్యయంపై వైసిపి నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి చదరపు అడుగుకు రూ. 3,945 ఖర్చు అవుతుంటే, అమరావతి హ్యాపీనెస్ట్ నిర్మాణానికి రూ. 3,393, గెజిటెడ్ అధికారుల నివాసాలకు రూ. 3,684 మాత్రమే వ్యయం అవుతోందని తెలిపారు. ఐకానిక్ భవనాలు కావడం వల్లే కొన్నింటికి కొద్దిగా ఖర్చు ఎక్కువ అవుతుందని, పార్లమెంట్ భవనానికైనా, తెలంగాణ సచివాలయం నిర్మాణానికైనా తొలిసారి పిలిచిన టెండర్లుకి.. పూర్తయ్యేనాటికి భారీగా ఖర్చయిందని.. ఖర్చు పెరగడం సహజమేనని పేర్కొన్నారు. వైసిపి నాయకులు ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు కూడా రావంటూ ఘాటుగా ఎద్దేవా చేశారు.

---




## 15న తెరుచుకోనున్న
# పాఠశాలలు

- స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌పై సర్వత్రా ఆందోళన
- వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణాశాఖ మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్,జూన్13:** ఈ నెల 15 నుంచి స్కూళ్లు తెరుచుకోనున్నాయి. కొత్త విద్యాసంవత్సరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతోంది. జూన్ 12 నుంచే ప్రారంభం కావాల్సిన స్కూళ్లు ఎండల కారణంతో 15 నుంచి తెరచుకోనున్నాయి. ప్రైవేట్ స్కూళ్ల బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయని వాపోతున్నారు. దీంతో విద్యాసంస్థల వాహనాలకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ లేని, విద్యార్థులను లెక్కకుమించి ఎక్కించుకుని నడుపుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెహికల్స్‌కు పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ తప్పనిసరి అని తెలిపారు. డ్రైవర్లు లైసెన్స్ లేకుండా, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడిపితే వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యా సంస్థల బస్సులు ఉండగా 22,158 బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. ప్రైవేట్ స్కూళ్లు, కళాశాల యాజమాన్యాలు ఫీజులపై ఉన్న శ్రద్ధ, బస్సుల ఫిట్‌నెస్‌పై కూడా ఉండాలని పేర్కొంటున్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రమాదానికి దారి తీసే అవకాశముందని వాపోతున్నారు. స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా పూర్తి కండీషన్‌లో ఉండాలని అధికారులు పేర్కొన్నారు. బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలని, డ్రైవర్ వయస్సు 60ఏళ్లకు మించరాదని పేర్కొంటున్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే, ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉండా లని, బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా వెల్లడిస్తున్నారు. విద్యార్థులను తీసుకొచ్చే వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. పాఠశాల ఉన్న ప్రాంతంలో రహదారిపై స్కూల్ జోన్ సైన్ బోర్డులు, రహదారి పై ప్రత్యేక రంగులు వేయించాలి. విద్యార్థులున్నారనే సంకేతాన్ని వాహనాల డ్రైవర్లు దూరం నుంచే గుర్తించేలా పిల్లల ఛాయాచిత్రాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. తరగతుల ప్రారంభం, ముగింపు సమయాల్లో రహదారిపై గేటు వద్ద రద్దీ సమస్య లేకుండా చూడాలి. పిల్లలు, వారి తల్లిదండ్రులు రోడ్డు దాటేలా జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హిస్తాం అని తెలిపారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమా న్యాలపై కఠినచర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటి స్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రీమార్కులు తెలియజేయాలి. ప్రమాదా లు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రు లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

---

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

- భార్య సంగీతను మళ్లీ కుటుంబంలోకి తీసుకు వచ్చే యత్నం
- రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్

**చెన్నై,జూన్13:** తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నారు. ఇంకోపక్క ఇండస్ట్రీకి కూడా దగ్గరగానే ఉంటున్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలాని కోర్టులో కేసు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు. దీంతో వీరిమధ్య దూరం బాగా పెరిగిందని, సంగీత ఇక లండన్ నుంచి రాదనుకున్నారు. త్వరలోనే విజయ్.. త్రిషను పెళ్ళి చేసుకుంటున్నట్లు కూడా వార్తలు వినిపించాయి. వీరిద్దరి మధ్య ఉన్న మనస్పర్థలను పరిష్కరించి, ఈ జంటను తిరిగి ఒకటి చేయడానికి కుటుంబ సభ్యులు తెరవెనుక గట్టి ప్రయత్నాలే చేసినట్లు తెలుస్తోంది. కొడుకు- కోడలిని కలపడానికి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ అత్యంత కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే కుటుంబ బంధాలను కాపాడుకోవడానికి శోభ స్వయంగా కోడలు సంగీతతో మాట్లాడి, ఇరుపక్షాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం అయ్యేలా చేసినట్లు సమాచారం. తల్లి చేసిన ఈ గట్టి ప్రయత్నాల వల్లనే విజయ్ - సంగీత మళ్లీ కలిసి ఒకే ఇంట్లో ఉండటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెన్నై వర్గాల సమాచారం. విజయ్ త్వరలోనే పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో.. భార్య సంగీత మళ్లీ ఆయన పక్కన చేరడం పొలిటికల్‌గా కూడా విజయ్‌కు చాలా ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంకో పక్క విజయ్ కొడుకు జేసన్ సంజయ్ కి కూడా ఇప్పుడు తండ్రి సపోర్ట్ చాలా అవసరం. అందుకే సంగీత కూడా భర్తతో ఉండడానికి ఒప్పుకొన్నారని అంటున్నారు. ప్రేమ, పెళ్ళి అంటూ విజయ్ వెనుక తిరిగిన త్రిషకు ఇప్పటివరకు ఒరిగింది ఏం లేదు. అలాంటప్పుడు విజయ్ - సంగీత కలిసిపోతే త్రిష సైలెంట్ గా ఉంటుందా.. అన్న చర్చ కూడా సాగుతోంది.




# ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.

# 'మెగా158' సెట్స్‌లో సందడి..

## నటి నివేదా పేతురాజ్ కోసం కేక్ కటింగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం చివీవస్త్రు158. ఈ సినిమా సెట్స్‌లో నటి నివేదా పేతురాజ్‌కు చిత్ర యూనిట్ ఒక స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చింది. నివేదా సినీ రంగంలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కోసం ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలిపింది. ఈ వేడుకకు సంబంధించిన వీడియోను నివేదా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. అందులో ఆమె సహనటి అనస్వర రాజన్‌తో పాటు ఇతర చిత్ర బృంద సభ్యులకు కేక్ తినిపిస్తూ కనిపించారు.

'ఒరు నాల్ కూతు' అనే తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా పేతురాజ్, దశాబ్ద కాలంగా తన కెరీర్‌లో విజయవంతంగా కొనసాగుతున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని 'మెగా158' టీం ఆమెను గౌరవించడం విశేషం. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు బాబీ కొల్లి తెలిపారు.



'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చివీవస్త్రు158పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో యువ నటి అనస్వర రాజన్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను ఇటీవలే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలకు పనిచేసిన విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కొల్ల అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.





# వందే భారత్‌లో ప్రయాణం..

## ఎమోషనల్ అయిన సోనూ సూద్

ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు.ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు.ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పొడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు.

# హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్





సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

## ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




# హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

## సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ పుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.

